ప్రజాశక్తి

సోమవారం 26 డిసెంబర్ 2022

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి




# వచ్చే ఏడాదంతా.. గ్లోబల్ సమ్మిట్లు

- జి -20కి విశాఖ సారథ్యం
- విశాఖ కలెక్టర్, జెసిల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

ప్రజాశక్తి -గ్రేటర్ విశాఖ బ్యూరో

**2023 సంవత్సరం అంతా గ్లోబల్ సమ్మిట్లతో విశాఖ హోరెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్నది ఎన్నికల సంవత్సరం కావడంతో అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. పెట్టుబడులు.. ఎపికి, అందునా ముఖ్యంగా విశాఖకు రావడం లేదన్న ప్రతిపక్షాల విమర్శలు నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడుల సదస్సులకు, ప్రపంచ దేశాల సారథ్యంలో తలపెట్టిన సదస్సులకు విశాఖను కేంద్ర బిందువుగా చేయాలన్న తలంపు ప్రభుత్వంలో కనిపిస్తోంది. దీంట్లో భాగంగా ప్రతిష్టాత్మక జి-20 సదస్సుకు విశాఖపట్నం వేదిక కానుంది.**

జి-20 అధ్యక్ష దేశంగా భారత్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది నవంబర్ వరకు సదస్సులు, వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా దేశంలోని 56 నగరాలు, పట్టణాల్లో వివిధ అంశాలకు సంబంధించి 200 సదస్సులు నిర్వహించబోతోంది. ఈ నేపథ్యంలో ఎపి నుంచి విశాఖపట్నాన్ని కేంద్రం ఎంపిక చేసినట్లు సమాచారం. 2023 ఫిబ్రవరి 3, 4 తేదీల్లో, ఏప్రిల్ 24న విశాఖ వేదికగా వివిధ అంశాలపై సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలో నిర్వహించే జి-20 సదస్సుకు నోడల్ అధికారిగా ప్రొటోకాల్ డైరెక్టర్‌ను, సెక్యూరిటీ నోడల్ అధికారిగా రాష్ట్ర డిజిపిని నియమించారు. విశాఖలో సదస్సు జరిగే మూడు రోజుల్లో ఆర్థిక రంగం, వ్యవసాయం, పర్యావరణం, విద్య, వైద్యం తదితర అంశాలపై 37 సమావేశాలు జరుగుతాయని జిల్లా అధికారులు తెలిపారు.

### వేలాది మంది ప్రతినిధులు హాజరు

వివిధ దేశాల ఆర్థిక మంత్రులు, విదేశాంగ మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్లు సదస్సుల్లో పాల్గొంటారని అధికారులు చెబుతున్నారు. తదనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, జెసి విశ్వనాథన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేస్తున్నారు. సదస్సు నిర్వహణకు మొత్తం 15 కమిటీలను ఏర్పాటుచేసి జెసి విశ్వనాథన్‌ను నోడల్ అధికారిగా నియమించారు. అతిథుల కోసం నగరంలోని స్టార్ హోటళ్లలో గదులను రిజర్వు చేస్తున్నారు.

# వలసల నివారణకు అధిక ప్రాధాన్యత

- ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యంలో 98.68 శాతం ఉపాధి కల్పన
- సకాలంలో కూలీల ఖాతాల్లో వేతనం జమ
- 'ప్రజాశక్తి'తో డ్వామా పథక సంచాలకులు సందీప్






ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలకు పనులు కల్పిస్తున్నాం. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా దరఖాస్తు చేసుకున్న కూలీలకు కాల పరిమితిలోపు జాబ్ కార్డులు మంజూరు చేస్తున్నాం. ఉపాధి పనులు చేసిన కూలీలకు సకాలంలో కూలి చెల్లిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యంలో 98.68 శాతం పనిదినాలు కల్పించాం' అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పథక సంచాలకులు ఇ.సందీప్ తెలిపారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లాలో ఉపాధి చట్టం అమలు, పనిదినాలు కల్పన, కూలి చెల్లింపు వంటి పలు అంశాలను ఆయన వివరించారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే..

**జిల్లాలో ఎన్ని జాబ్‌కార్డులున్నాయి ?**

జిల్లాలో 24 మండలాల్లోని 645 పంచాయతీల్లో 3.54 లక్షల మందికి జాబ్‌కార్డులు మంజూరు చేశాం. జాబ్ కార్డులో నమోదైన వేతనదారులు 6.26 లక్షల మంది వున్నారు.

**ఎన్ని కుటుంబాలకు పని కల్పించారు ?**

1.88 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాం. పనిచేసిన వేతనదారులు 2.79 లక్షల మంది వున్నారు. వీరు సగటున రూ.192.85 వేతనం పొందుతున్నారు. జగనన్న పచ్చతోరణం పథకంలో భాగంగా 804.84 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచుతున్నాం.

**వంద రోజులు పనిదినాలు కల్పించిన కుటుంబాలు ఎన్ని ?**

1150 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించాం. సగటున ఒక్కో కుటుంబం 45 రోజులపాటు పని చేసింది. సకాలంలో 98.75 శాతం వరకు కూలి డబ్బులు అందుతున్నాయి. పనిచేసిన పది రోజుల్లోపు కూలీల మిగతా 2లో..

## ముగిసిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో

వార్త మెయిన్‌లో..

## అమానవీయ మనుధర్మం అంతం కావాలి

వార్త 2లో..

## చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మరు

వార్త 2లో..



విశాఖ నగరంలోని ఓ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చర్చిల వద్ద సందడి వాతావరణం


వార్తలు లోపలి పేజీల్లో..

# 'ఉక్కు' నిర్వాసిత కాలనీల్లో దీక్షలు

స్టీల్‌ప్లాంట్‌ను పోరాటాలతో కాపాడుకుంటామన్న నేతలు

ప్రజాశక్తి - ఉక్కునగరం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమం వేడెక్కుతోంది. ఉక్కు నిర్వాసిత కాలనీల్లో ప్రజలు, కార్మికులు, నిర్వాసితులు ఎక్కడికక్కడ దీక్షలకు దిగుతున్నారు. ఉక్కు నిర్వాసిత సగర సంక్షేమ సంఘం, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో వడ్లపూడి నిర్వాసిత కాలనీ లక్ష్మీపురంలో స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ఆదివారం నిరసన దీక్ష ప్రారంభమైంది. టిడిపి విశాఖ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జివిఎంసి కార్పొరేటర్లు డాక్టర్ బి.గంగారావు, లేళ్ల కోటేశ్వరరావు, బొండా జగన్, పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, కో - కన్వీనర్ జె.అయోధ్యరామ్, నాయకులు జె.రామకృష్ణ తదితరులు దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ లక్షలాది మంది ప్రజలకు ఉపాధి కల్పించిందని అన్నారు. అటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. స్టీల్‌ప్లాంట్ కోసం 32 మంది ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను వృథా కానివ్వబోమని అన్నారు. ఇప్పటికీ 8500 మంది ఉక్కు నిర్వాసితులకు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. తక్షణమే వారందరికీ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మిగతా 2లో..




దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు

మొదటి పేజీ తరువాయి..

## వలసల నివారణకు అధిక ప్రాధాన్యత

ఖాతాల్లో వేతనాలు జమవుతున్నాయి. కూలీలకు నిర్దేశిత కాలంలోగా వేతనాలు అందేలా పర్యవేక్షిస్తున్నాం.

**ఈ ఏడాది పనిదినాల లక్ష్యం ?**

ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలకు 85 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతవరకు 83.88 లక్షల పనిదినాలు ఇవ్వగలిగాం. పనిదినాల లక్ష్యంలో 98.68 శాతానికి చేరుకున్నాం. చేసిన పనిదినాలకుగాను కూలీలకు రూ.161.77 కోట్లు ఖర్చయింది.

**అమృత్ సరోవర్ పనుల పురోగతి ఎలావుంది ?**

అమృత్ సరోవర్ కింద 102 పనులకు ఆమోదం లభించింది. వీటిలో 30 పనులు పూర్తయ్యాయి. మరో 72 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవి అనుకున్న గడువులోగా పూర్తికానున్నాయి.

## 'ఉక్కు' నిర్వాసిత కాలనీల్లో దీక్షలు

ప్రభుత్వం ఇప్పటికైనా స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమంతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డి.అప్పలనాయుడు, పోరాట కమిటీ నాయకులు రామస్వామి, శ్రీనివాసరాజు, శ్రీనివాస్ నాయుడు, చిత్రాడ సన్యాసిరావు పరంధామయ్య సుబ్బన్న, జ్యోతి ప్రసాద్, కోమటి శ్రీనివాసరావు, ప్రగడ వేణుబాబు, సంతోష్ కుమార్ రాజు, ఎం.దానయ్య, కె.రమణ, వీరాస్వామి, కె.వేణు, వివి.రమణ, కె.శ్రీనివాసరావు, దానప్పలు పాల్గొన్నారు.

**గాజువాక :** గంగవరం గ్రామంలో గంగవరం, జాలారిపల్లిపాలెం, పెద్ద పల్లిపాలెం, చిన్నపల్లి పాలెం ప్రజలు నిరాహార దీక్ష చేపట్టారు. వంద మంది యువకులు దీక్షలో పాల్గొన్నారు. జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రామస్వామి, పోరాట కమిటీ ఛైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

**పాదయాత్రలు**

**ఉక్కునగరం :** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వాసిత కాలనీల్లో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో పాదయాత్రలు చేపట్టారు. నడుపూరు, సీతానగరం ప్రాంతాల్లో పాదయాత్రలు సాగాయి. సంఘం జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడారు. జనవరి 27న విశాఖ స్టీల్ తృష్టి గ్రౌండ్‌లో ప్రజా కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో యూనియన్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు, నాగభూషణం, శంకర నారాయణ, వంశీ, గొందేశి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**'ఉక్కు' నిర్వాసితులకు నేటికీ అన్యాయం**

**కలెక్టరేట్ :** స్టీల్‌ప్లాంట్ నిర్మాణం జరిగితే అందులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మబలికి సుమారు 22 వేల ఎకరాల భూములను రైతుల నుంచి సేకరించి కర్మాగారం నిర్మించి, ఇప్పటికీ సుమారు 8500 మంది నిర్వాసితులకు ఉపాధి కల్పించలేదని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు వై.కొండయ్య అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారానికి 633వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ములికివాడ నివాసుల సంక్షేమ సంఘం (ఎంఎన్ఎస్ఎస్) మహిళలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం దక్కని ఉక్కు నిర్వాసితులకు స్టీల్‌ప్లాంట్ మిగులు భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో ఎంఎన్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి ఇసరపు లక్ష్మి, కె.జయమ్మ, బి.కళావతి, ఎ.దాలమ్మ పాల్గొన్నారు.

## చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మరు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** టిడిపి అధినేత చంద్రబాబు అభివృద్ధి గురించి ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. చంద్రబాబు మానసిక పరిస్థితి బాలేదని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని తెలిపారు. విశాఖ నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మానసిక పరిస్థితి దిగజారి పోయిందనడానికి బొబ్బిలి బహిరంగ సభనే నిదర్శనమన్నారు. రానున్న కాలంలో మరొక రాజకీయ విధ్వంసానికి ఆయన పథకాలు రచిస్తున్నారని తెలిపారు.

## ఓపెన్ చెస్ టోర్నీలో సత్య తేజేశ్వర్‌కు ప్రథమ స్థానం

**ప్రజాశక్తి - విశాఖపట్నం :** ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎవిపిఎంపి స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంటు పోటీలు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగాయి. రాష్ట్ర నలుమూలల నుంచి 257 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో విశాఖ జిల్లాకు చెందిన మద్దూరి సత్యతేజేశ్వర్ 7 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచి రూ.5,500 నగదుతో పాటు ట్రోఫీని గెలుచుకున్నాడు. ద్వితీయ స్థానం శ్రీకాకుళం జిల్లాకు చెందిన సేతు మాధవ్ ఎలుమహంతికి, తృతీయ స్థానం విశాఖ జిల్లాకు చెందిన ఎన్.కార్తీక్‌కు దక్కాయి. వారికి నగదు బహుమతులు, ట్రోఫీలు దక్కాయి. విజేతలకు ఎయు స్పోర్ట్స్ డైరెక్టర్ ఎన్.విజయ మోహన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ట్రెజరర్ కె.జ్వాలాముఖి, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.బాబూరావు, సిఇఒ వి.శ్రీకాంత్, ఆర్బిటర్ ఎంవిఎస్.ప్రసాద్, డి.అప్పన్న, రవితేజ పాల్గొన్నారు.

# అమానవీయ మనుధర్మం అంతం కావాలి

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** దేశంలో అన్ని రకాల అసమానతలకు, ముఖ్యంగా కులవ్యవస్థకు మనుధర్మ శాస్త్రమే మూలమని దళిత హక్కుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి వెంకటరమణ తెలిపారు. ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం సమాఖ్య ఆధ్వర్యంలో మనుధర్మశాస్త్ర దహన దిన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమానవీయ మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న తగలబెట్టారని.. అదే స్ఫూర్తితో ప్రతి ఏడాదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 72 ఏళ్ళైనా ఇంకా మనుస్మృతి అమలవుతోందని, ఇది రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. భీమ్ సేన వార్ అధ్యక్షులు కె.చిన్నారావు మాట్లాడుతూ ధర్మశాస్త్రాల పేరుతో అధర్మం కొనసాగుతోందని, మానసిక బానిసత్వాన్ని పెంచిపోషిస్తున్నారని అన్నారు. దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ మాట్లాడుతూ ప్రాచీన కాలంలో ఈ మను ధర్మశాస్త్రమే సుదీర్ఘ కాలం పాటు ఒక రాజ్యాంగంగా కొనసాగిందని, దాన్ని వెనక్కి నెట్టి భారత రాజ్యాంగాన్ని మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మనకు అందించారని గుర్తు చేశారు. భారత నాస్తిక సమాజం అధ్యక్షులు వై.నూకరాజు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి సహా పలు మనువాద పార్టీలు, సంస్థలు మనుధర్మ శాస్త్రాన్ని పెంచి పోషిస్తూ, కులవ్యవస్థను కాపాడుతూ అసమానతలను పెంచుతున్నాయన్నారు. కార్యక్రమంలో పోర్టు ఎస్‌సి, ఎస్‌టి ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఉమామహేశ్వరరావు, న్యాయవాది ర్యూన్నీ, భీమ్ సేన వార్ ఉపాధ్యక్షులు వి.దుర్గారావు, గుడివాడ అప్పారావు పాల్గొన్నారు.

**సీతమ్మధార :** భారతదేశంలో అన్ని రకాల అసమానతలకు కారణం మను ధర్మ శాస్త్రమేనని, అందువల్లే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దాన్ని తిరస్కరించి తగలబెట్టారని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని బుల్లయ్య కాలేజీ సమీపంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యాన మనుధర్మ శాస్త్ర దహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో మను ధర్మ శాస్త్రాన్ని దహనం చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుద్ధ వందన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సొసైటీ గౌరవాధ్యక్షులు, కెజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున, రిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ తెన్నేటి జయరాజ్, సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కల్యాణరావు, ప్రధాన కార్యదర్శి జెవి.ప్రభాకర్, కోశాధికారి గార సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఇంటి గురుమూర్తి, సహాయ కార్యదర్శి బి.గౌతమ్‌బాబు ప్రసంగించారు. మానసిక బానిసత్వానికి మనుధర్మ శాస్త్రం పునాది వేసిందని అందుకే దీన్ని తిరస్కరిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ప్రాతిపదికన అందించిన భారత రాజ్యాంగాన్ని అందరూ ఆచరించాలని కోరారు.

## సిఐటియులో 200 మంది భవన నిర్మాణ కార్మికులు చేరిక

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** జడ్జి కోర్టు సింగ్ హోటల్ జంక్షన్ వద్ద శ్రీ కనకదుర్గ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం సభ్యులు 200 మంది సిఐటియులో చేరారు. ఆదివారం ఆ కార్మికులంతా జంక్షన్ వద్దకు చేరుకొని సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ హక్కుల సాధనకు ఏకమవ్వాలని, లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఎంతో నష్టపోతారని తెలిపారు. ఇప్పటికే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధిని ఇతర కార్యక్రమాలకు మళ్లించి ప్రభుత్వం దుర్వినియోగపరిచిందని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా బిల్డింగ్ వర్కర్లకు అన్యాయమే జరిగిందన్నారు. ప్రభుత్వాలు ఏదో ఒక రూపాన ఎంతోకొంత ఇతర కార్మికులకు అందజేసినప్పటికీ భవన నిర్మాణ కార్మికులకు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అదే సమయంలో వారు దాచుకున్న డబ్బులను ఇతర కార్యక్రమాలకు మళ్లించడం దుర్మార్గమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏ సమస్య వచ్చినా సిఐటియులో ఉండే కార్మిక వర్గం మొత్తం అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సోమినాయుడు, పోలయ్య, ఈశ్వరరావు, రామారావు, గోపాలం, గణ, జోన్ కార్యదర్శి కె.నరసింగరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు

## వీరభద్రస్వామికి ఘన సత్కారం

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి స్వశక్తితో ఎదిగిన నాయకుడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రస్తుతించారు. వీరభద్ర స్వామి ఉప సభాపతిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో స్థానిక ఉడా చిల్డ్రన్ ఏరీనాలో ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అందరికీ ఆదర్శనీయులని అన్నారు. కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ తనను శాసనసభ ఉప సభాపతిగా ఎంపిక చేసి ఆర్యవైశ్య సామాజిక తరగతికి గౌరవాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నిరాశాజనకంగా మామిడి పూత

## ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలో ఈ ఏడాది కూడా మామిడి పూత ఆశాజనకంగా కనిపించడంలేదు. మామిడి తోటల వల్ల ఖర్చు తప్ప రాబడి రావడం లేదని రైతులు ఆందోళన చెందుతునానరు. మండలంలోని పోట్నూరు, రెడ్డిపల్లి, తునివలస, నేరేళ్లవలస, చిన్నపురం, ఐనాడ, బి.తాళ్లవలస, బుడ్డివలస, కోరాడ, వెంకటాపురం, రేవిడి, పాండ్రంగి, మద్ది, పద్మనాభం, అనంతవరం, పెంట, కొవ్వాడ, గంధవరం, బాందేవపురంలో మామిడి తోటలు ఉన్నాయి. ఈ ఏడాది సువర్ణరేఖ రకం మామిడి చెట్లుకు పూత బాగా వచ్చింది. బంగినపల్లి, కలెక్టర్, ముంతమామిడి తదితర రకాల మామిడి చెట్లకు పూత సరిగా రావడంలేదని రైతులు చెబుతున్నారు. మండలంలోని కొవ్వాడ, గంధవరం, పెంట, అనంతవరం గ్రామాల్లో రైతులు ఎక్కువగా మామిడి తోటలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పూత తక్కువగా రావడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పూత రావడం కోసం మందులు పిచికారీ చేశారు. వచ్చిన పూతకు మకరం పట్టకుండా ఉండేందుకు కూడా మందులు పిచికారీ చేస్తున్నారు. ప్రస్తుతం పొగమంచు లేకపోవడంతో వచ్చిన పూత నిలబడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. రెండేళ్లుగా మామిడి పూత లేక వ్యాపారులు తమవైపు కన్నెత్తి కూడ చూడలేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ఎకరానికి మందులు పిచికారీకి రూ.30 వేలు వరకు ఖర్చు అయిందని రైతులు చెబుతున్నారు. పూత బాగా రాకుంటే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



మండలంలోని కవ్వాడ గ్రామంలో మామిడి తోటకు మందు పిచికారీ చేస్తున్న రైతు

# కాలుష్య కోరల్లో బొడ్డపాలెం పరిసరాలు



ప్లైవుడ్ కంపెనీ నుంచి వెలువడుతున్న కాలుష్యం

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం పరిసర ప్రాంతాల్లో ఉన్న కర్మాగారాల నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల గ్రామాలతో పాటు పలు విద్యాలయాలు కాలుష్యంలో చిక్కుకుంటున్నాయి. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ యజమానులు నిబంధనలు పాటించకుండా దట్టమైన పొగ విడిచిపెడుతుండటంతో కర్మాగారం చుట్టూ ఉండే విద్యాలయాల విద్యార్థులు, గ్రామస్తులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వెల్లంకి బొడ్డపాలెం హార్బర్ స్కూల్, వెల్లంకి జగనన్న కాలనీ, వెల్లంకి హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, గాలిపేట, బోయపాలెం, వేములవలస గ్రామాల నడుమ సుమారు 20 కంపెనీలు ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ప్లైవుడ్, ఐరన్, కంపెనీల నుంచి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు విపరీతమైన పొగ వెలువడుతుండటంతో వాతావరణం కలుషితమవుతోంది.

ప్లైవుడ్ కంపెనీలో బాయిలర్‌లో వేసిన ప్లైవుడ్ చెక్క గమ్ముతో కూడుకొని ఉండడంతో మంటపెట్టేటప్పుడు అధిక పొగ వెలువడుతోంది. ఈ కంపెనీల సమీపంలోని పాఠశాలల విద్యార్థులు, నివాస గృహాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ కంపెనీలపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

**జిల్లా వ్యాప్తంగా పలు చర్చిల్లో క్రైస్తవ సోదరులు ఆదివారం క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.**

**కలెక్టరేట్ :** బాల వికాస ఫౌండేషన్ సంస్థ అధ్వర్యాన బీచ్ రోడ్ స్కూల్లో సంస్థ కార్యదర్శి నరవ ప్రకాశరావు కేక్ కట్ చేసి బాలలకు పంచిపెట్టారు. సామాజిక వేత్త అన్నమ్మ బాలలకు సమకూర్చిన కానుకలను నరవ ప్రకాశరావు బాలలకు అందజేశారు. బాలలు గీతాలు ఆలపించారు.

జగదాంబ సెంటర్‌లోని ట్రినిటీ లూథరన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, యువజన నృత్య ప్రదర్శనలు, మహిళల గీతాలాపనలు చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లిని ఘనంగా సత్కరించారు. క్రిస్మస్ కేకును చిన్నారుల మధ్య కట్ చేశారు. చివరిగా క్యాండిల్ సర్వీస్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ ఎం రాబర్ట్ పాల్ స్మిత్, సంఘ కాపరులు శ్రీకాంత్, యెహోషువ, సంఘ పెద్దలు, క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నాయి.

**కంచరపాలెం :** కంచరపాలెంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో త్రీ స్టార్ వాకర్స్ క్లబ్‌లో త్రీ స్టార్ వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గుమ్మడి అచ్చిబాబు ఆధ్వర్యాన క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రీస్తు మానవాళి కోసం జన్మించిన విధానం, చూపిన ప్రేమ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ ఎం రాబర్ట్ పాల్ స్మిత్, పిళ్ళా అర్జునుడు, ఎంజిఎఫ్, ఆర్‌సివివి.నూకరాజు, ఎంజిఎఫ్, డిప్యూటీ గవర్నర్, కార్యదర్శి సిహెచ్.సత్యనారాయణ, కోశాధికారి సాన అప్పారావు, సంయుక్త కార్యదర్శి ఇ.ప్రకాశరావు, జాలీ వాకర్, రవీంద్ర బెహెర, కె.రాజశేఖర్, ఫాదర్ డేవిడ్ రాజు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిజెపి పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ రాపేటి నారాయణరావు ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




ట్రినిటీ లూథరన్ చర్చిలో జాన్‌వెస్లిని సన్మానిస్తున్న ప్రతినిధులు

## సిపిఐ వార్షికోత్సవం

ప్రజాశక్తి- తగరపువలస : సిపిఐ 98వ వార్షికోత్సవాన్ని ఆదివారం పలుచోట్ల నిర్వహించారు. స్థానిక సిపిఐ ఏరియా సమితి ఆధ్వర్యాన జిఆర్.భవన్, చిట్టివలస, తగరపువలస, విల్సన్‌పేట, కొత్తపేట, అల్లూరి సీతారామరాజు కాలనీ తదితర ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అల్లు బాబూరావు, ఎస్.ఆదినారాయణ, ఎం వీర్రాజు, కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు రక్తదానం

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన స్థానిక ఆలయం వద్ద ఆదివారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర టెక్నాలజీ కో-ఆర్డినేటర్ రాం ప్రసాద్, జిల్లా అధ్యక్షులు నాయుడు ప్రారంభించారు. ఎఎస్.రాజా బ్లడ్ బ్యాంక్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎ నాయుడు, సత్య సాయి గౌరవాధ్యక్షులు చంద్రరావు, కన్వీనర్ జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ద్వారకా ట్రాఫిక్ సిఐ కెవిఎన్‌వి.ప్రసాద్ ఆధ్వర్యాన ఆదివారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. టిటిడీ, రుషికొండ, ఆరిలోవ, బాలాజీనగర్ ప్రాంతాలలో చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో ప్రమాదాలు జరుగుతున్న తీరు, నివారణ చర్యలపై వీడియోల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## యువశక్తి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -మధురవాడ : ఎండాడలోని జనసేన కార్యాలయంలో యువ శక్తి పోస్టర్‌ను భీమిలి ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ యువతను ఉద్దేశించి చేపట్టినట్లు తెలిపారు. ఐదవ వార్డు పరిధిలోని మారికవలస వద్ద ఆటోలకు పోస్టర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో బివి.కృష్ణయ్య, శేఖర్, శ్రీనుబాబు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు ఘోరాలు

### దొంగ హల్‌చల్

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆదివారం తెల్లవారుజామున దొంగ ఓ ఇంట్లో చొరబడి హల్‌చల్ చేసిన ఘటన విశాలాక్షినగర్‌లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ద్వారకా జోన్ నేర విభాగపు సిఐ రమణమూర్తి కథనం ప్రకారం... విశాలాక్షినగర్‌లోని బివికె కళాశాల తరువాత వీధిలో ఉంటున్న చిన్నపిల్లల వైద్యులు యశ్వంత్‌శ్రీలత ఇంటి తలుపు విరగ్గొట్టి గుర్తు తెలియని లోపలకు ప్రవేశించాడు. తెల్లవారుజామున విధులకు వెళ్లాల్సిన డాక్టర్ యశ్వంత్ తలుపు తెరిచి ఉండడం గమనించి బయటకు రావడంతో దొంగ వెనుకనుంచి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. యశ్వంత్ వెంటనే దొంగను పట్టుకున్నారు. ఇంట్లో సభ్యులంతా కేకలు వేయడంతో డాక్టర్ చేతిని కొరికి దొంగ పారిపోయాడు. దొంగ సెల్ ఫోన్, టీషర్ట్ ఇంట్లో వదిలి పారిపోయాడు. సిఐ రమణమూర్తి ఆధ్వర్యాన పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగ వదిలిన వస్తువులను స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### క్షతగాత్రుడిని తరలిస్తున్న ఆటో బోల్తా - పలువురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని దిబిడి గ్రామానికి చెందిన చిన్ని ముత్యాలు ఆదివారం పిల్లలతో సరదాగా క్రికెట్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు పడిపోవడంతో తొడ భాగంలో కాలు విరిగిపోయింది. క్షతగాత్రుడిని కుటుంబీకులు ఆటోలో విశాఖపట్నం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలో చిన్నప్పన్నపాలెం వద్ద ఆటో ప్రమాదానికి గురై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న కాలు విరిగిపోయిన ముత్యాలతోపాటు చిన్ని రాములమ్మ, తాటికొండ గణేష్,చిన్ని లక్ష్మణులకు గాయాలయ్యాయి. గాయపడిన తాటికొండ గణేష్, రాములమ్మలను వేరే ఆటోలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

**మానవత్వం చూపిన టిడిపి నేతలు**

ఆటో ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపునకు 108 వాహనం కోసం ఎదురుచూస్తుండగా, అదే సమయంలో దిబిడి గ్రామంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి వెళ్లి వస్తున్న టిడిపి మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు తమ వాహనాల్లో క్షతగాత్రులను ఎక్కించి మానవత్వం చాటుకున్నారు. బంగారుమెట్ట వరకు తీసుకెళ్లి ఎదురుగా వచ్చిన 108 అంబులెన్స్ ఎక్కించారు.

## పేదలకు చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఉమర్ ఆలీ షా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఉమర్ ఆలీ షా ఆదివారం స్థానికంగా ఉన్న సుమారు 40 మంది పేద మహిళలకు చీరలు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 21వ వార్షికోత్సవం సందర్భంగా ఈ మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ జ్ఞాన, ధ్యాన సాధన అలవర్చు కావాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ అక్కుభట్ల శర్మ, వెంకటరావు, ఎన్‌టికె.వర్మ, పి.ఆనందకుమార్, మంజుల, డివి.నారాయణరావు, రామారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఆనందపురం:** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో శుభ బలరాం సేవా ట్రస్ట్ ఆధ్వర్యాన వృద్ధులకు ట్రస్ట్ చైర్మన్ ప్రసాదరావు పట్నాయక్ దుప్పట్లు పంపిణీ చేశారు. వాజపేయి జయంతి సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకలపాటి రవిరాజ్, ఉప్పాడ అప్పారావు, మీసాల రామునాయుడు, బోర శ్రీను, పి.సాయిరమేష్, పి.చిన్నారావు, దుక్క అప్పలసూరి, కె.కృష్ణ, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్‌డి రాష్ట్ర కో-కన్వీనర్‌గా అచ్చిబాబు

ప్రజాశక్తి -ఆనందపురం : స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ రాష్ట్ర కో-కన్వీనర్‌గా లోడగల అచ్చిబాబు ఎన్నికయ్యారు. మండలంలోని లోడగలవానిపాలెం గ్రామానికి చెందిన అచ్చిబాబును ఈ నెల 23న కర్నూలులో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 41వ రాష్ట్ర మహాసభలలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అచ్చిబాబు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి పనిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్రకమిటీకి ధన్యవాదాలు తెలిపారు.



# కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆరిలోవలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

**ఆరిలోవ** : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆరిలోవ సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరిలోవ జోన్ అధ్యక్షులు ఐసి.నాయుడు మాట్లాడుతూ, కుల వివక్షకు వ్యతిరేకంగా తమ సంఘం నిరంతరమూ పోరాడుతుందన్నారు. ఆరిలోవ ప్రాంతంలో అత్యధికమంది ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్మికులే ఉన్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, గిరిజనులపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జోన్ కమిటీ నాయకులు పి.మణి, డి.నాగరాజు, ఆర్.నవీన్‌కుమార్, డేవిడ్, నాగేశ్వరరావు, పి.గోపీకృష్ణ, ఆర్.గణపతిరావు, సిఐటియు నాయకులు వి.నరేంద్రకుమార్, ఎ. రమణ తదితరులు పాల్గొన్నారు.

**గాజువాక** : జివిఎంసి 85వ వార్డు పరిధి అగనంపూడి పునరావాస కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివాడ చైత్ర భూమి యువజన సేవా సంఘం ఆధ్వర్యాన కెవిపిఎస్ 2023 క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ కార్యదర్శి టి.చిరంజీవి మాట్లాడుతూ, అన్ని వర్గాల వారికి స్వేచ్ఛ సమానత్వం కావాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించినప్పటికీ, పాలకులు వాటిని సక్రమంగా అమలుచేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, సిఐటియు నాయకులు నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.


శనివాడలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్ నాయకులు

## మతవిద్వేషాలు సృష్టించే వారి పట్ల జాగ్రత్త : డివైఎఫ్ఐ





ప్రజాశక్తి -కంచరపాలెం : మతవిద్వేషాలు సృష్టించే వారిపట్ల జాగ్రత్త వహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.ఎస్.ఎన్.రాజు కోరారు. మతోన్మాద వ్యతిరేక కమిటీ ఆధ్వర్యాన తాటిచెట్లపాలెం చర్చికి వచ్చిన భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోమ్ రాజ్యంలో బానిసల విముక్తి కోసం పోరాడిన వీరుడు క్రీస్తు అన్నారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా అందరూ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలోకి రావాలని, మతసామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. క్రైస్తవులపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులకు రక్షణగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శ్రావణ్, జిల్లా సహాయ కార్యదర్శి బి.ప్రసాద్, జిల్లా నాయకులు శరత్, రఘు పాల్గొన్నారు.


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న పుర్రె సురేష్ యాదవ్, నమ్మి అప్పలసత్యనారాయణ

## 'యాదవులు ఐక్యతను చాటాలి'

ప్రజాశక్తి - ములగాడ : యాదవులు ఐక్యతను చాటాలని పశ్చిమ నియోజకవర్గం యాదవ వంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు నమ్మి అప్పలసత్యనారాయణ యాదవ్, 59వ వార్డు వైసిపి అధ్యక్షులు పుర్రె.సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. మధురవాడలోని శిల్పారామం జాతరలో ఉమ్మడి విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్రమానికి నియోజకవర్గం యాదవ వంశం సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీని అప్పలసత్యనారాయణ, సురేష్‌యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఇటీవల ఆర్‌కె.బీచ్‌లో జరిగిన రాధాకృష్ణ మహోత్సవాలకు యాదవులంతా హాజరై ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.


వైవి.సుబ్బారెడ్డికి వివాహ ఆహ్వానం అందిస్తున్న ఎంపీ సత్యనారాయణ

## వైవి.సుబ్బారెడ్డికి వివాహ ఆహ్వానం

ప్రజాశక్తి- సీతమ్మధార : బెంగళూరులో జనవరి 27న జరగనున్న తన కుమారుని వివాహానికి హాజరు కావాలంటూ టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డిని విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ) పాల్గొన్నారు.

## ఆంజనేయుడిని దర్శించుకున్న చొక్కాకుల

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు పరిధి గాంధీనగర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేనను నడిపించే నాయకుడేడీ?

ప్రజాశక్తి-పెందుర్తి : విశాఖలో మంచి పోటీ ఉన్న నియోజకవర్గంగా పెందుర్తి ఒకటి అని చెప్పుకోవచ్చు. ఇక్కడి నుంచి ద్రోణంరాజు సత్యనారాయణ వంటి సీనియర్ నాయకులు పోటీ చేశారు. 2024 ఎన్నికల్లో పెందుర్తి నుంచి వైసిపి, టిడిపి, జనసేన ఎవరికి వారే గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో టిడిపి వ్యతిరేకతతో వైసిపి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ గెలిచారు. జనసేనకు 18 వేలకు పైబడి ఓట్లు సాధించగలిగారు. 2024లో గెలుస్తామనిజనసేన ధీమా వ్యక్తం చేస్తోంది. అయితే నియోజకవర్గంలో పార్టీని నడిపించే నాయకుడు కరువయ్యాడు. ఈ నియోజకవర్గంలో కాపులను గెలిపించాలని గట్టిగా వినిపిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు కాపులు సమావేశాలు, చర్చలు నిర్వహించారు. జనసేన తరపున ఇక్కడి నుంచి శివశంకర్ పోటీ చేస్తారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. నియోజకవర్గంలో జనసేనకు ఓటుబ్యాంకు చాప కింద నీరులా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆరు నెలల క్రితం జెర్రిపోతులపాలెం, సబ్బవరంలో జనసేనలోకి చేరికలు జరిగాయి. అప్పటినుండి ఇప్పటివరకు ఎటువంటి మార్పూ లేదు. ఈ నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గం నుంచే మంచి బలమున్న నాయకులను మిగతా పార్టీలు దించుతున్నట్లు ప్రచారం సాగుతుంది. దీన్ని జనసేన ఏవిధంగా ఎదుర్కొంటుందో వేచి చూడాల్సివుంది. అధిష్టానం గట్టిగా పట్టించుకోవడంలేదని జనసేన కార్యకర్తలు మరోవైపు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల ముందు వచ్చి హడావిడి చేస్తే ప్రజలకు ఏమి సమాధానం చెప్పగలమని కార్యకర్తలు తర్జనభర్జన పడుతున్నారు.


అప్పారావు దంపతులను సన్మానిస్తున్న ప్రతినిధులు

## క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

ప్రజాశక్తి -గాజువాక : క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని ప్రముఖ న్యాయవాది అండిబోయిన లక్ష్మి అన్నారు. నేపాల్‌లో ఇటీవల జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి అప్పారావును యాత, శ్రీశైలం, గౌడ, ఈడిగ, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యాన గాజువాకలో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి గాజువాకకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాలకు సంజీవరావు, పోలవరపు రమణబాబు, నెల్లి సాధువు, పాల్గొన్నారు.

## 'కాపులకు ద్రోహం చేయొద్దు'

ప్రజాశక్తి-సీతమ్మధార, కలెక్టరేట్ : కాపు జాతికి ఏ ఒక్కరూ ద్రోహం చేయవద్దని, ఎవరు ఎక్కడ ఉన్నా అందరినీ సమానంగా ఆదరించాలన్నదే మిరియాల వెంకటరావు సిద్ధాంతం అని దానికి అందరమూ కట్టుబడి ఉందామని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో రాయలసేన ట్రస్టు ఆధ్వర్యాన కీర్తిశేషులు మిరియాల వెంకటరావు 83వ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ, ఎన్నో సందర్భాల్లో ఐక్యతలేక పోవడం వల్లనే పూర్తిగా ఎదగలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు హనుమంతరావు, శివశంకర్ నుంచి నేటి బొత్స సత్యనారాయణ వరకు ఎంతో మంది ఉన్నత స్థాయికి వెళ్ళినప్పటికీ ఆశించిన స్థాయిలో ఎదగలేకపోయామన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపులు ఎవరు ఎక్కడ ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా తప్పకుండా ఆదరించాలని కోరారు. ఒకే పార్టీలో ఉన్న అందరికీ న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. మిరియాల వెంకటరావు కాపు జాతి ఔన్నత్యానికి ఎంతగానో పాటుపడ్డారని, తనకు విద్యార్థి దశ నుంచి ఆయనే మార్గదర్శకులు అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, తమ సామాజిక వర్గాలకు సంపూర్ణ సహకారం అందిస్తూనే, ఇతర సామాజిక వర్గాలనీ కలుపుకుపోవాలన్నారు. రాయల సేన అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ, క్రమం తప్పకుండా మిరియాల వెంకట్రావు జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా కాపు జాతి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. తొలుత మిరియాల వెంకట్రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కాపు సామాజిక నేతలు గాదె బాలాజీ, దొరబాబు, కరణం కళావతి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.


పండ్లు అందిస్తున్న హిమబిందు

## ఉచిత లలిత సంగీత శిక్షణ

ప్రజాశక్తి-సీతమ్మధార : పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి సందర్భంగా విమలకృష్ణ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ మండపాక శారద ఆధ్వర్యాన ఆదివారం పౌర గ్రంథాలయంలో ఉచిత లలిత సంగీత శిక్షణ నిర్వహించారు. ఘంటసాల స్వరపరిచి గానం చేసిన పాడకే నారాణి, వెలిగించవే చిన్ని వలపు దీపం, తిరు వేంకటాధీశ వంటి ప్రసిద్ధ లలిత గీతాలను ప్రముఖ గాయకులు, విజయనగర ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల గాత్ర విభాగ విశ్రాంత అధ్యాపకులు బి.ఎ.నారాయణ నేర్పారు. అధిక సంఖ్యలో ఔత్సాహికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ మండపాక శారద

## 56వ వార్డులో వాజ్‌పేయి జయంతి

ప్రజాశక్తి-కంచరపాలెం: జివిఎంసి 56వ వార్డు పరిధి కంచరపాలెంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అరటిపళ్లు, రొట్టెలను బిజెపి మండల అధ్యక్షులు కోరుబిల్లి హిమబిందు పంపిణీ చేశారు. ఒబిసి జిల్లా కార్యదర్శి దాసరి శివశంకరరావు మాట్లాడుతూ, భారతదేశంలో నేషనల్ హైవేను అభివృద్ధి చేసి వాజ్‌పేయి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో మల్ల మహేష్, యల్లపు నర్సింగరావు, బీశెట్టి నారాయణరావు, రాపేటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# 56వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన



ధర్నా శిబిరంలో పాల్గొన్న జెఎసి నేతలు

ప్రజాశక్తి - రాంబిల్లి : తమ సమస్య పరిష్కారానికి నాబ్ మెయిన్ గేటు వద్ద నేవీ నిర్వాసితులు చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 56వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా నేవీ నిర్వాసితుల సమస్యలపై ఢిల్లీలోని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణశాఖ అధికారులను కలిసి, సమస్యలను విన్నవించి వచ్చిన జెఎసి నేతలు ధర్నా శిబిరంలో పొల్గొని మాట్లాడారు. కొత్తపట్నం వాడ నరసాపురం, కొప్పుగొండపాలెం, నేవీ పునరావాస్ కాలనీ, ప్రభావిత గ్రామాలైన, చిన్న కలవలపల్లి కొత్తపేట గోవింద పాలెం వాడపాలెం గ్రామాల సమస్యలపై కేంద్ర రక్షణమంత్రి, ఆ శాఖ అధికారులు, నేవీ అధికారులకు విన్నవించామని, దీనిపై ఇప్పటికే అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి, ఆధ్వర్యంలో చర్చలు జరిగాయని, త్వరలో నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. దీనిపై ఈనెల 26న సోమవారం మరోమారు అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌లో చర్చలు జరిపేందుకు నిర్వాసితన నేతలు రావాలని కోరారు. దీనిపై ఇప్పటికే జిల్లా, నేవీ అధికారులకు సమాచారమిచ్చామని తెలిపారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, జి దేముడు నాయుడు, జేఏసీ పెద్దలు, నిర్వాసితులు పాల్గొన్నారు

# శ్మశాన వాటికలో 'పచ్చదనం పరిశుభ్రత'



యంత్రాలతో శ్మశానవాటిక శుభ్రపరుస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు, స్థానికులు

ప్రజాశక్తి - మునగపాక రూరల్: మండలంలోని తోటాడ జంక్షన్ సమీపంలోని శ్మశానవాటికలో ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. కొన్నాళ్లుగా నిరాదరణకు గురైన శ్మశానవాటికలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి తొలగించారు. పక్కనే ఉన్న డంపింగ్ యార్డును సైతం శుభ్రపరచారు. ట్రస్ట్‌ప్రతినిధులతోపాటు యంత్రాల సాయంతో పారిశుధ్య పనులు చేపట్టి, శ్మశానవాటికను అందంగా తీర్చిదిద్దారు. అనంతరం శ్మశానవాటిక చుట్టూ కొబ్బరి, రావి, మర్రి, నేరేడు తదితర మొక్కలు నాటారు. స్వామి వివేకానందుని స్ఫూర్తితో కుల,మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, దొడ్డి బాలాజీ, పోలమరశెట్టి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి బోరు ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : నునపర్తి పంచాయతీ జేపీ అగ్రహారం గ్రామం శ్మశానవాటికలో ఆదివారం మండల పరిషత్ నిధులతో చేతి బోరు వేశారు. గ్రామ సర్పంచ్ చుక్క అనురాధ, ఉప సర్పంచ్ యండ్రా పైడిరాజు, తదితరులు ఆధ్వర్యంలో బోరు వేయించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు..

## పలు గ్రామాల్లో ధనుర్మాస పూజలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ధనుర్మాసం సందర్భంగా పలు గ్రామాల్లో శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రతిరోజూ తెల్లవారుజామున పూజలు చేస్తున్నారు ఈ సందర్భంగా పురవీధులలో శ్రీకృష్ణుని విగ్రహాలను ఊరేగిస్తున్నారు. హరిపాలెం ,ఎం జగన్నాధపురం ,తిమ్మరాజుపేట, జగ్గన్నపేట తదితర గ్రామాల్లో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

# అధికారం కాదు ... ఆత్మీయతే శాశ్వతం

### తూర్పుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స



మంత్రి బొత్సను సత్కరిస్తున్న తూర్పుకాపులు

ప్రజాశక్తి - అనకాపల్లి : అధికారం కాదు ఆత్మీయతే శాశ్వతమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ అన్నారు. ఆదివారం హేమగిరి సత్యనారాయణ దేవస్థానం మామిడితోటలో జరిగిన తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆత్మీయ వన సమారాధనలో మాట్లాడుతూ, ఉన్నతస్థానానికి ఎదిగిన తూర్పుకాపులు పక్కనున్న సాటి కులస్తులకు చేయూతనందించాలని సూచించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ తనకు ఇంతటి హోదా లభించడానికి తాను ఈ కులంలో పుట్టడమే కారణమన్నారు. తన తాత, తండ్రితోపాటు తనను ఐదు దశాబ్దాలుగా రాజకీయంగా అక్కున చేరుకున్నారని, ఎవరికి ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కార మార్గాన్ని చూపుతామని భరోసా ఇచ్చారు. తూర్పు కాపులకు బిసి సర్టిఫికెట్లు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తూర్పు కాపుల కోసం కళ్యాణ మండపాన్ని నిర్మాణానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం స్థలాన్ని కూడా పరిశీలన చేశామన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ తూర్పుకాపులు ఐక్యంగా రాజకీయంగా ఎదగాలన్నారు. తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకూ కాపులంతా తూర్పుకాపు లేనని అందరూ బిసి సర్టిఫికేట్ పొందేందుకు అర్హులేనన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అనకాపల్లి నుంచి కాపు అభ్యర్థిని నిలబెట్టి గెలిపించాలన్నారు. సంఘ నాయకులు యర్రంశెట్టి సత్యారావు మాస్టారు మాట్లాడుతూ కాపుల సంఖ్య మెజారిటీ ఉన్నా అధికారానికి దూరంగా ఉన్నామన్నారు. సంఘం అధ్యక్షులు పలకా రాము అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మంత్రులు బొత్స, గుడివాడలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిటిడీ దేవస్థానం మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు అనకాపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ పలకా యశోదారవి, ఎంపిపిలు గొర్లి సూరిబాబు, కలగా గున్నయ్యనాయుడు, కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్, మాదంశెట్టి చినతల్లి నీలబాబు, కొండా రాజీవ్,సంఘ కార్యదర్శి యడ్ల త్రినాధరావు పాల్గొన్నారు.

# పేదల పింఛన్లు తొలగిస్తే ఉద్యమిస్తాం




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

ప్రజాశక్తి- అనకాపల్లి : అర్హులైన పేదల పింఛన్లను అకారణంగా తొలగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని గొలగం గ్రామంలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్‌రెడ్డి సైకో పాలన పోవాలంటే సైకిల్ అధికారంలోకి రావాలన్నారు. టిడిపి హయాంలోనే గ్రామాలు అభివృద్ధి జరిగిన సంగతి గుర్తు చేశారు. వైసిపి అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకు 92612 92612 నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ తలారి కాశి నాయుడు, మాజీ సర్పంచ్ చీకటి రాంబాబు, సెలపు రెడ్డి శ్రీనివాసరావు, మింది రాము పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని అచ్చెర్ల, జి. భీమవరం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాల్లో "మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.వైసిపి నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాయల మురళి, ఉగ్గినరమణమూర్తి, అచ్చెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు, నైనంశెట్టి రమణారావు, వేగి గోపీకృష్ణ, సిద్దిరెడ్డి సూర్య నారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం



అనకాపల్లి, వడ్డాదిలో పార్టీ జెండా ఎగరేస్తున్న సిపిఐ నేతలు

ప్రజాశక్తి- వడ్డాది : సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చయ్యపేట మండలం పెద్దాది గ్రామంలో పార్టీ కార్యకర్త కసిరెడ్డి మంగనాయుడు ఎర్రజండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గసభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలు నెరవేర్చాలని, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల సమస్యలు, సంక్షేమానికి సిపిఐ నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు.

కార్యక్రమంలో విస్సర్స్ నాగూర్, రావడ వరహాలు. వర్రి వరహాలు గనివాడ రాము, వర్రి సూరిబాబు, కసిరెడ్డి రాము, శ్రీరామమూర్తి, రాము, కొండబాబు మహేష్, ఈశ్వరరావు, తలుపుల నాయుడు, శ్రీను, నాయుడు, కసిరెడ్డి నాయుడు, ఆర్ఎస్ నాయుడు. పాల్గొన్నారు.

### జగనన్న గృహ నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారునికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మూలపేట గ్రామంలో పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మండల సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో అరుణపతాక ఆవిష్కరణ చేశారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ. 1.80లక్షలు పునాదులకే సరిపోతుందని, ఇక సొంతింటి కల ఎలా సాధ్యమని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అప్పలరాజు, చిన్న చిన్ని, కొండబాబు, ఆదినారాయణ, సత్తిబాబు, శ్రీను, శేషు పాల్గొన్నారు.

# విలేకర్లపై వైద్యాధికారి రుసరుస!

### ఆసుపత్రిలోకి వెళ్లడంపై ఆగ్రహం

### బూడి ఆదేశాలంటూ నిర్లక్ష్యపు సమాధానం

ప్రజాశక్తి- కె కోటపాడు : మండల కేంద్రం కోటపాడులోని 30 పడకల ఆసుపత్రిలో విలేకరులకు చేదు అనుభవం ఎదురైంది. ఆసుపత్రిలో రోగులకు భోజనం సరిగా పెట్టడంలేదని, వైద్యసేవలు సరిగా అందడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వాటిని పరిశీలించేందుకు వెళ్లిన విలేకర్లు ఆసుపత్రి పరిసరాలను పరిశీలిస్తుండగా, ఎదురుపడిన డ్యూటీ డాక్టర్ సబ్బవరపు పావని మండిపడ్డారు. విలేకరుల పట్ల దురుసుగా మాట్లాడుతూ మిమ్మల్ని ఎవరు లోపలికి అనుమతించారు, గెటౌట్ అంటూ విరుచుకుపడ్డారు. డాక్టర్ పావని తీరుపై నిశ్చేష్టులైన విలేకర్లు, ఆసుపత్రిలో సేవలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వాటిని పరిశీలించడానికి వచ్చామని చెప్పేలోగానే, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు విలేకర్లను లోపలికి అనుమతించొద్దంటూ చెప్పారని డాక్టర్ పావని సమాధానమిచ్చారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఫోన్‌లో సంప్రదించి, జరిగిన విషయం తెలియపరచగా ఆమె కూడా అదే రీతిలో స్పందించారని విలేకర్లు తెలిపారు. దీనిపై మంత్రులతోపాటు జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లేందుకు విలేకర్లు సమాయత్తమవుతున్నారు.

# 354 మందికి కంటి పరీక్షలు




వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న బ్రాండిక్స్ పార్టనర్ దొరైస్వామి

ప్రజాశక్తి- అచ్యుతాపురం : బ్రాండిక్స్ ఇండియా అపరెల్ ఆధ్వర్యంలో ఆదివారం 97వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటిఆసుపత్రి సౌజన్యంలో నిర్వహించిన శిబిరానికి ఐదుగురు చిన్నారులతో సహ 375 మంది కంటి రోగులు హాజరయ్యారు. 354 మంది రోగులను నేత్ర వైద్యులు పరీక్షించారు.వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 266 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించగా, వారికి కంటి అద్దాలను ఉచితంగా బ్రాండిక్స్ ఇండియా పార్ట్నర్ దొరస్వామి అందించారు. 25 మందికి అంతరకుసుమాలున్నట్లు గుర్తించి ఆపరేషన్‌కు రిఫర్ చేశారు. మరో ఆరుగురికి ఇతర కంటి ఆపరేషన్ల కోసం నేత్ర వైద్యులు రిఫర్ చేశారు. రోగులకు మజ్జిగ పలహారాలు, భోజనం సదుపాయం కల్పించారు.

ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి మాట్లాడుతూ, సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా బ్రాండిక్స్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టిడిపి కార్యాలయానికి స్థలం కేటాయింపుపై వినతి

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి జిల్లా టిడిపి కార్యాలయానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కలెక్టరుకుదరఖాస్తు చేసిన విషయాన్ని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు దృష్టికి ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వర రావు వివరించారు. శ్రీకాకుళం విజయనగరం జిల్లాల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబును కలిసివిషయాన్ని విన్నవించారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న బుద్ద

# టిడిపితో సమర్థవంతమైన పాలన



దేవరాపల్లిలో ఇదేం ఖర్మలో టిడిపి నేతలు, కార్యకర్తలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : అసమర్థత వైసిపి ప్రభుత్వ పాలనతో రాష్ట్ర ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని మాడుగుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పీవీజీ కుమార్ అన్నారు. సమర్థవంతమైన పాలన కావాలంటే చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన తక్షణ ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. మండలంలోని గరిసింగి పంచాయతీ చిన గంగవరం గ్రామంలో నియోజకవర్గ టిడిపి నేత పైలా ప్రసాదరావుతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఉచిత బోర్లు ఇస్తానని హామీనిచ్చిన సిఎం జగన్ మాటతప్పి మోసం చేశారన్నారు. ధరాభారం, పన్నులమోతతో పేదల జీవనాన్ని వైసిపి ప్రభుత్వం దుర్భరం చేసిందనిమండిపడ్డారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వీడికడ మాజీ జెడ్‌పిటిసి పి సత్యవతి, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతల పాత్రునాయుడు, టిడిపి అనకాపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, గట్రెడ్డి కొండలరావు, కర్రి నాయుడు, వాలా బు సర్పంచ్ బుజ్జి, బండారు రామారావు, నాగయ్యపేట సర్పంచ్ కర్రి దేవుడు నాయుడు, కడిమి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**రాంబిల్లి** : మండలంలోని మూలజంప గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ అవినీతి, ఆక్రమాలు, అరాచకపాలనపై ఇంటింటికి వెళ్లి వివరించారు. టిడిపి మండల అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు (దిను బాబు), మాజీ సర్పంచ్ వేగి రాము, పార్టీ మండలకార్యనిర్వాహక కార్యదర్శి ఎవిఎస్ ప్రసాద్, పాల సంఘం మాజీ అధ్యక్షులు కోరుబిల్లి సత్తిబాబు, కాళ్ళ అప్పారావు, పండూరి నాగేశ్వరరావు, పండూరి శ్రీను, వేగినాయుడు, వేగి శ్రీను, వేగి గోవింద, కాళ్ళ సత్తిబాబు, సూరిబాబు, జలపాల అప్పలనాయుడు, కాళ్ళ సూరిబాబు, వేగి భాస్కరరావు పాల్గొన్నారు

## యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : యువత క్రీడల్లో రాణించాలని జనసేన మండల నాయకులు కుంచ అంజిబాబు కోరారు. ఆదివారం తన సొంత నిధులతో సమకూర్చిన క్రీడ సామగ్రిని కొటాన కోటి చేతుల మీదగా శంగార గ్రామానికి చెందిన యువతకు అందజేశారు.జనసైనికులు మజ్జి ఈశ్వరరావు రాజు. మహేష్. గోవిందా. శ్రీను, గంగు నాయుడు. పాల్గొన్నారు.

## వాజ్‌పేయికి ఘననివాళి

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తాళ్ళపాలెంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొనగంటి అప్పారావు, కరక సత్యనారాయణ పాల్గొన్నారు

## సర్పంచ్ సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు



సర్పంచ్ సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని శివారు గిరిజన పంచాయతీ వాలాబు గ్రామం నుంచి కోణాం వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా తుప్పలతో నిండి, గుంతలు పడడంతో, వాలాబు గ్రామ సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి సత్యనారాయణ (బుజ్జి), తమ సొంత నిధులతో ఆ రోడ్డు మార్గంలో ఉన్న పిచ్చి తుప్పలను తొలగించి, గుంతలు పూడ్చారు. ఈ రోడ్డు మార్గం గుండా నిత్యం ప్రయాణించే వాహనదారులు, కాలు నడకన వెళ్లే పలువురు గిరిజనులు, సర్పంచ్ కు అభినందనలు తెలిపారు.

# అన్ని రంగాల్లో ఆర్యవైశ్యుల రాణింపు

## డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి



డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

ప్రజాశక్తి -కశింకోట : సమాజంలో ఆర్య వైశ్యులకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, వారు ఏ రంగంలోనైనా రాణించే సత్తా ఉందని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం కశింకోట ప్రభాకర్ చౌదరి తోటలో నిర్వహించిన అనకాపల్లి నియోజకవర్గస్థాయి ఆర్యవైశ్య వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్య వైశ్యులు వ్యాపారానికి పరిమితి కాకుండా విద్య, ఇతర రంగాల్లోనూ రాణిస్తున్నారని, తన కుమార్తె డాక్టర్‌గా, ఎంతోమంది లాయర్లు ఇంజినీర్లు, ఐటి రంగాలలో దేశ విదేశాలలో స్థిరపడిన విషయాన్ని గుర్తు చేశారు.ఆర్యవైశ్యులు అడుగిడిన అన్ని రంగాల్లోనూ విజయం సాధించడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా తాను ఎన్నికైతే, ముఖ్యమంత్రి జగన్ తనను డిప్యూటీ స్పీకర్ పీఠంపై కూర్చోబెట్టి ఆర్యవైశ్యులకు అధిక గౌరవం, ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఆర్యవైశ్యులపై ఉన్న గౌరవంతోనే సుబ్బిశెట్టి పాత్ర ఉన్న చింతామణి నాటకాన్ని ముఖ్యమంత్రి జగన్ నిషేధించారన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాల పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామిని సత్కరించారు. కార్యక్రమంలో అనకాపల్లి కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కోరుపోలు జగదీశ్వరరావు, శ్రీధరాల సోమరాజు, వాసవీ బాల విహార్ చైర్మన్ కెవివి రమణయ్య, కరస్పాండెంట్ పల్లపోతు మురళీకృష్ణ, వైశ్య యువజన సంఘంఅధ్యక్షుడు సూరే సతీష్ కుమార్, కార్యదర్శి గుండా సాయి గోపాల్, కోశాధికారి వెలగా కాశీపతి ఉన్నారు.

# అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ



కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి- కె.కోటపాడు : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1996-67 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు భారతరత్న, మాజీ రాష్ట్రపతి. ఏపిజెఅబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పూర్వవిద్యార్థుల ప్రతినిధి భక్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో పదోతరగతి చదివి, పాతికేళ్ల పూర్తయిన సందర్భంగా పాఠశాలలో కలాం విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించామన్నారు. స్ఫూర్తిమంతుడైన అబ్దుల్‌కలాం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోకం ప్రసాద్, మల్లాది కామేష్, బండారు రామన్నపాత్రుడు, డి వెంకట్. కొల్లి సోమనాథ్, బి. లక్ష్మణ పాల్గొన్నారు.

## కైకాల సత్యనారాయణకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఘన నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇటీవల కన్నుమూసిన సీనియర్ తెలుగు సినీ నటుడు కైకాల సత్యనారాయణకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఘన నివాళ్లర్పించింది. సత్యనారాయణ సంతాప సభను ఆదివారం ఉదయం ఎయు మానవ వనరుల అభివృద్ధి శాఖ కేంద్రంలో ఏర్పాటు చేసింది. తొలుత సొసైటీ అధ్యక్షులు ఆచార్య ఎన్.ఎడి.పాల్, కార్యదర్శి నరవ ప్రకాశరావు. ఉపాధ్యక్షులు కాశీ విశ్వేశ్వరరావు, బి.చిన్నారావులు సత్యనారాయణ ఫొటోకు పూలదండ వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యనారాయణ విలక్షణ నటుడన్నారు. సినిమా రంగానికి ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయనకు జాతీయ స్థాయిలో రావలసిన గుర్తింపు రాలేదని, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం ఆకస్మికంగా మృతిచెందిన సీనియర్ నటుడు చలపతిరావు మృతికి ఫిల్మ్ సొసైటీ సంతాపం తెలిపింది. సమావేశంలో శ్రీదేవి, ఆర్.శివకుమార్, డాక్టర్ నాయక్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





అనకాపల్లి, చోడవరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి జీవిఎంసీ మెయిన్ హైస్కూల్ 1985-86 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బొజ్జన్న కొండ వద్ద జరిగింది. ఈఉదయం నుంచి పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. మిత్రమా కుశలమా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మహదేవ శాస్త్రి, కోశాధికారి దాసరి తాతారావు, నిర్మల్, కొల్లూరి శ్రీనివాసరావు, ఎం్ర శ్రీనివాస్ రావు, గోవిందు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

**చోడవరం** : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 1988-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం డిగ్రీ కాలేజీ ఆవరణలోకలుసుకున్నారు. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ, వివిధ రంగాల్లో స్థిరపడిన వాళ్లంతా మళ్లీ కలుసుకోవడం ఆనందంగా ఉందని, ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థి హరిక రామకృష్ణ, పలువురు పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అనకాపల్లిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పీలా

ప్రజాశక్తి- అనకాపల్లి : మేజర్ పంచాయతీ తుమ్మపాలలో టిడిపి నాయకులు కొత్తపల్లి జయరాజ్ ఆధ్వర్యంలో బర్మా కాలనీ మన్నా చర్చ్ ఫాస్టర్ శశికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని, కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ కొణతాల శ్రీనివాసరావు, తలారి కాశీనాయుడు, సత్య అప్పారావు, చదరం కాశి, కంకణాల ఆదిమూర్తి, నడిపల్లి నాయుడు పాల్గొన్నారు.


**కొత్తకోట**:రావికమతం మండలంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధ రాత్రి నుంచే కొత్తకోట బాలయేసు (ఆర్ సిఎం చర్చి )దేవాలయంలో ఫాదర్ జాకోబ్, ఫాదర్ బెన్ని ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు వివిధ పోటీలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి ఉల్లాసంగా గడిపారు. కొత్తకోటతో పాటు రోలుగుంట, కొవ్వూరు, దొండపూడి, కొత్తపట్నం, మత్స్యవానిపాలెం, కిత్తంపేట గ్రామాల క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. రావికమతం, మేడివాడ, చినపాచిల, తట్ల బంద, తోటకూరపాలెం చర్చిలలో క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

**సబ్బవరం**: అమృతపురం గ్రామంలో రేమా బ్లెస్సింగ్ చర్చిలో ఫాస్టర్ కృపారావు ఆధ్వర్యంలో చిన్నపిల్లలలో కలిసి కుమారి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ప్రత్యేక ప్రార్థనలు, పాటలు, ఆరాధన నిర్వహించారు. రెవ.కుమారి క్రిస్మస్ సందేశం వినిపించారు. సంఘ సభ్యులు సామ్రాట్ కుమార్, నవీన్, డేవిడ్ రాజు, గణేష్, రవి, సువర్ణమ్మ, మేరీ రత్నం, లావణ్య, రజని, సుధ, జ్యోతి పాల్గొన్నారు.

**చోడవరం** : ద్వారకానగర్ ఇమ్మాన్యుయేల్ చర్చిలో క్రిస్మమస్ వేడుకలు నిర్వహించారు. 1500 మందికి చర్చి నిర్వాహకులు అన్నసమారాధన నిర్వహించారు.

**కశింకోట** : మండలంలోని జమాదులపాలెం గ్రామంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోము నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో రాష్ట్రమంత్రి గుడివాడ అమరనాథ్ పాల్గొన్నారు. మంత్రికి పూలమాలలు వేసి సత్కరించారు. ఎంపిపి కలగా లక్ష్మీ, సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు పాల్గొన్నారు

**అచ్యుతాపురం**: అచ్యుతాపురంలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. బాలబాలికలు విభిన్న వేషధారణలతో అలరించారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలంకరణ చేశారు.



కొత్తకోట ఆర్‌సిఎం చర్చిలో ప్రార్థనలు



అచ్యుతాపురంలో క్రిస్మస్ వే డుకల్లో యువత ఆటాపాట

రాజకీయాలతీతంగా నేతలు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

**బుచ్చయ్యపేట**: మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట, గుణ్ణంపూడి, రాజాం, సీతయ్యపేట, తదితర గ్రామాల్లో చర్చిల్లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే క్రైస్తవులు చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**కె..కోటపాడు** : శత్రువులను మిత్రులుగా మార్చి, వారిని శాంతిమార్గంలో పయనించేలా ఏసుక్రీస్తు ప్రేమను పంచారని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. రొంగలినాయుడు పాలెం గ్రామంలో అగాపే ఫుల్ గోస్పెల్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పైలా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసారు. పాస్టర్ కె.శ్యాంతోపాటు సంఘ పెద్దలకు, దైవ జనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం తరుపున పైలా ప్రసాదరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బి. కోటేశ్వరరావు, రొంగలి అప్పల నాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, కన్నూరు సూర్యనారాయణ యువత సాగర్, శంకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
సోమవారం 26 డిసెంబర్ 2022


# ఫణికుమార్ దాతృత్వం..

◆ బోన్‌మ్యారో బాధితుడు నీరజ్‌కు రూ.50వేల ఆర్థిక సహాయం
◆ ప్రజాశక్తి కథనానికి స్పందన ◆ కొత్తకోట గ్రామస్తులు ప్రశంసలు



దాతృత్వం చాటుకున్న ఫణికుమార్

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గుమ్ముడు ఫణికుమార్ తన ఉదారతను చాటుకున్నారు. దాతలూ..ఆదుకోరూ పేరిట ప్రజాశక్తిలో కథనం ఈనెల 25న వచ్చింది. ఈ కథనాన్ని అన్ని వాట్సాప్ గ్రూపుల్లో స్నేహితులు, బంధువులు షేర్ చేశారు. అదే గ్రామానికి చెందిన విద్యార్థి గట్రెడ్డి నీరజ్ (15) తీవ్ర రక్తహీనత వ్యాధితో బాధపడుతుండగా బోన్ మేరో ట్రాన్స్ ప్లాంటేషన్‌కు సుమారు రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు నీరజ్ తల్లిదండ్రులు తీవ్ర వేదనలో ఉన్నారు. తన కుమారుడి ప్రాణాలను ఎలా కాపాడుకోవాలా అనే తపనతో ఉన్నారు. ఇలా ఉండగా నీరజ్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎన్ఆర్ఐ ఫణికుమార్ స్పందించారు. బాధిత కుటుంబానికి స్వయంగా ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఫణికుమార్ స్పందించి తన తండ్రి జగదీశ్వరరావు జ్ఞాపకార్థం రూ.50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని బాధితుడు నీరజ్ తల్లి బ్యాంకు ఖాతాలో నేరుగా నగదును జమ చేశారు. ఇదిలా ఉండగా ఫణికుమార్‌కు చిన్న నాటి నుంచి విద్య, చెస్ పోటీల్లో ఎంతో మక్కువ కనపరిచేవారు. విద్యల్లో అన్ని తరగతుల్లో ఎంతో బాగా చదివేవారు. తన తండ్రి కూడా ఆయన్ను ఎంతగానో ప్రోత్సహించారు. ప్రస్తుతం అమెరికాలో స్థిరపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఫణికుమార్ రూ.50వేలను అందజేయడంతో కొత్తకోట గ్రామస్తులు, బాధిత కుటుంబీకులు, జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, చిననాటి స్నేహితుడు, రావికమతం జిల్లా పరిషత్ హైస్కూల్ రికార్డ్ అసిస్టెంట్ గుడాల గంగాధర్ అభినందించారు.




ఫోన్ పే ద్వారా పంపిన రూ.50 వేలు

## పశు సంవర్ధక శాఖ సహాయకుల సంఘం ఉపాధ్యక్షునిగా నాగేశ్వరరావు ఎన్నిక



ప్రజాశక్తి-రావికమతం:పశు సంవర్ధక శాఖ సహాయకుల సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా పొట్నూరి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. విజయవాడలో నిర్వహిం చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పశుసంవర్ధక శాఖ సహాయకుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాను గోవిందరాజు, ఏపీ ఎన్జీవో విఎఫ్ చైర్మన్ సేవా నాయక్, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. అనకాపల్లి జిల్లా రావికమతం మండలం గుడివాడ పంచాయతీ సచివాలయం పశు సంవర్ధక శాఖ సహాయకులుగా పనిచేస్తున్న పొట్నూర్ నాగేశ్వరరావు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం పట్ల గుడివాడ సర్పంచ్ గుమ్మాల శంకర్రావు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ యూనియన్ పటిష్టతకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## 'వినియోగదారుల కన్వీనర్'గా గంగబాబు

ప్రజాశక్తి-మాకవరపాలెం: అనకాపల్లి జిల్లా వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా కన్వీనర్‌గా గనిశెట్టి గంగబాబు ఎంపికయ్యారు. విశాఖపట్నంలో జరిగిన హక్కుల సమావేశంలో మాకవరపాలెం మండలం కోడూరు గ్రామానికి చెందిన గనిశెట్టి గంగబాబును జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గొర్లి శ్రీనివాస్ నాయుడు ప్రకటించారు.



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

## ఘనంగా వెంకన్న ఊరేగింపు

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు ఆదివారం ఇత్తడి సప్పరం వాహనంపై శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, భాగవతం గోపాల చార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఇత్తడి గరుడ వాహనం లోనూ , గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఆదివారం మధ్యాహ్నం కర్ణాటక రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వీరప్పన్ దంపతులు ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శిం చుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు.

## 72 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో లింగాపురం జంక్షన్ వద్ద స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా 72 కిలోల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లక్ష్మీ లాల్ లారీలో ప్రయాణం చేస్తూ పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తిని, లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.



పట్టుబట్ట లారీ

## సిఎం సభను విజయవంతం చేయండి

### - ఎంపిపి సుర్ల రాజేశ్వరి



ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: ఈనెల 28న నర్సీపట్నంలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో 1000 కోట్లతో తాండవ ప్రాజెక్టు, మెడికల్ కాలేజీ శంకుస్థాపనకు సిఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటిస్తున్నారని, అలాగే నర్సీపట్నంలో జరిగే బహిరంగ సభను నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, మహిళలు విజయవంతం చేయాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి ఇంత భారీ ప్రాజెక్టులను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ఎంఎల్ఏ ఉమాశంకర్ గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాటర్ ట్యాంక్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో బిబి.పట్నం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్‌కు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకంలో గ్రామానికి రూ.80లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. వాటర్ ట్యాంక్‌కు రూ.52లక్షలు, ఇంటింటికి పైపులైన్‌కు రూ.28లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ ట్యాంక్ నిర్మాణం పూర్తయితే గ్రామంలో అందరికి తాగునీరు సరఫరా అవుతుందని, దీంతో ప్రజలందరికి దాహార్తి తీరుతుందన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్



నిర్మాణంలో ఉన్న ఆలయం

## శరవేగంగా నూకాంబిక ఆలయ నిర్మాణం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో లింగంపేట నూకాలమ్మ అమ్మవారి దేవాలయం నిర్మాణ పనులు నూకాంబిక దేవస్థాన కమిటీ చైర్మన్ బొండల నూక రత్నం ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. దేవాలయ నిర్మాణానికి గోలకొండ కుటుంబీకుల ఆధ్వర్యంలో టీటీడీ ఎండోమెంట్ బోర్డ్‌కు ఆరు లక్షల రూపాయల డిపాజిట్ సొమ్ము చెల్లించగా వాటితో కలుపుకొని దేవాదాయశాఖ 30 లక్షల రూపాయలను మంజూరు చేసింది. దీంతో నెల రోజులుగా నిర్మాణ పనులు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొండల రాజు, స్థానిక సర్పంచ్ తోకల సంతోష్‌కుమార్‌ల పర్యవేక్షణలో జరుగుతున్నాయి.



నిలిచిన రైతు భరోసా కేంద్రం నిర్మాణం

## నిలిచిన ఆర్‌బికె నిర్మాణ పనులు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల కేంద్రంలో గల రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె) నిర్మాణం ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పనులు సాగుతున్నాయి. మండల కేంద్రంలో ఇప్పుడు నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రం వెలుగు సమాఖ్య సంఘానికి సంబంధించిన గదిలో కొనసాగుతుంది. నిర్మాణం ఆలస్యంగా జరుగుతూ ఉండడంతో కార్యాలయంలో సిబ్బంది, సమావేశాలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని అందుబాటు లోకి తీసుకు రావాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో అంగన్వాడి పోస్టుల భర్తీకి శుక్రవారం సిడిపిఓ సుజాత నోటిఫికేషన్ విడుదల చేశారు. మండలంలో అంగన్‌వాడీ కార్యకర్త 1, మినీ కార్యకర్తలు 3, ఆయాలు 10 పోస్టులకు గాను అభ్యర్థులు ఈనెల 26 నుండి వచ్చేనెల 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమగ్ర సమాచారానికి ఫోన్: 7799662778 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

**గొలుగొండ:** మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఓ జివి.రమణి ఒక ప్రకటనలో తెలిపారు. రాజుపేట, ఎరకంపేట, కొంగసింగి-1, చోద్యం-2 అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు పదో తరగతి పాసై, స్థానికంగా నివాసం కలిగిన వారు ఉండాలన్నారు. 01.07.2022 నాటికి 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. జనవరి 5వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

**నర్సీపట్నం టౌన్:** నర్సీపట్నం ఐసిడియస్ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త 1, ఆయాలు 11 మొత్తం 12 పోస్టులకు గాను నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి ప్రకటన విడుదల చేశారు. గబ్బాడలో అంగన్వాడి కార్యకర్త ఒకటి, కే.ఎల్లవరం, మున్సిపాలిటీ లో రెల్లి వీధి, శ్రీరాంపురం, చీడిగుమ్మల, లింగాపురం, వేములపూడి, బలిఘట్టం, కొంగసింగి, చోద్యం, కె.బి పాలెం, కుసర్లపూడిలకు ఒక్కొక్క ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు.పదవ తరగతి ఉత్తీర్ణత ఉండి స్థానికంగా స్థిర నివాసం ఉండాలన్నారు. 21 సంవత్సరముల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. వివాహిత స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను ఈనెల 26 నుండి వచ్చే నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ కార్యాలయం (నర్సీపట్నం)లో నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా కార్యాలయ పని దినములలో మాత్రమే అందజేయాలన్నారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరించబడునని ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యాంజలి విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి -కొత్తకోట:**రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన విద్యార్థిని జలుమూరి భవాని (11) జిల్లా స్థాయి షెటిల్ పోటీలలో ప్రతిభ చాటింది. శనివారం రాత్రి నర్సీపట్నం మండలం పెద్దబొడ్డేపల్లి ఆర్‌సిఎం ఆడిటోరియంలో జిల్లా స్థాయిలో షెటిల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొత్తకోట విద్యాంజలి స్కూల్ తరుపున అండర్ 11, 15 విభాగం లలో విద్యార్థిని భవాని పాల్గొని అత్యంత ఉత్తమ ప్రతిభ కనబర్చింది. అండర్ 11 విభాగం డబుల్స్‌లో ప్రధమ స్థానంలో నిలివగా, సింగిల్ విభాగంలో ద్వితీయ సాధించింది. అలాగే అండర్ 15 డబల్ విభాగంలో కూడా పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలిక భవాని స్థానిక విద్యాంజలి స్కూల్‌లో అయిదో తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా బాలికను కోచ్ దుర్గాప్రసాద్, కుటుంబ సభ్యులు బొట్టా లింగరాజు, గ్రామస్తులు అభినందించారు.



షీల్డ్ అందుకుంటున్న భవాని



ఎంపికైన క్రీడాకారులతో కోచ్

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి-ఎస్.రాయవరం:**రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు అడ్డురోడ్డు క్రీడాకారులు ఎంపికయినట్లు కోచ్ రాంచరణ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 23న శుక్రవారం మధురవాడ ద్రోణంరాజు కళ్యాణమండపంలో జరిగిన అండర్-14, అండర్17 సెలక్షన్లలో తిమ్మాపురం పంచాయతీ అడ్డురోడ్డు తైక్వాండో క్లబ్ కు చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులు ఆరు బంగారు పతకాలు, ఐదు రజిత, మూడు కాంస్య పతకాలు సాధించారని కోచ్ రాంచరణ్ తెలియజేశారు. వీరందరూ ఈ నెల 27 నుండి 29 వరకు నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి కాంపిటీషన్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న గ్రంథాలయాధికారి

## గ్రంథాలయంలో చిల్డ్రన్స్ క్లబ్

**ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:**స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి లైబ్రేరియన్ దమయంతి గ్రంథాలయం ప్రాముఖ్యతపై వివరించారు. గ్రంథాలయాల వినియోగంపై పిల్లలకు వివరించారు. పుస్తక పఠనం, వాటి విలువలపై అభిప్రాయాలను తెలియజేశారు. ప్రతి ఆదివారం తప్పక గ్రంథాలయానికి హాజరు అవుతామని పిల్లలు అన్నారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాశక్తి-గొలుగొండ:** మండలం కేడిపేటలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు మేకా సత్యనారాయణ, గొలుగొండ మండల పార్టీ కార్యదర్శి మేక భాస్కరరావు, గ్రామ కార్యదర్శి సిరియాద్రి వాసుదేవరావు తదితరులు పతాకాన్ని ఆవిష్కరించారు.

# తవ్విన రంగురాళ్లు ఎక్కడున్నాయి?

### -ఆ కోణంలో విచారణ ఏదీ? -కోట్లలో వ్యాపారం?

**ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:**గోలుగొండ మండలంలోని పప్పుశెట్టిపాలెం సమీపంలో ఆరిలోవ ఆటవీప్రాంతం మెయిన్ రోడ్డుకు అనుకోని 10 రోజులపాటు అక్రముగా గుట్టుచప్పుడు కాకుండా రంగురాళ్ల తవ్వకాలు సాగించినట్టు అటవీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే తవ్విన రంగురాళ్లు ఎక్కడ ఉన్నాయి? ఎంతకమ్మారు? ఎవరికి అమ్మారు? అన్న కోణంలో మాత్రం విచారణ సాగిన దాఖలాలు కానరాలేదు. 10 రోజులపాటు మెయిన్ రోడ్డుకు అనుకోని తవ్వకాలు సాగినా అటవీ అధికారులకు తెలియకపోవడం విడ్డూరం. నిరంతరం అరిలోవ అటవీ ప్రాంతంలో గస్తీలో ఉన్న సిబ్బంది రైతులు తమ అవసరాల కోసం అడవిలో చిన్న చెట్టును కొట్టినా ప్రతాపం చూపిస్తుంటారు. రంగురాళ్ల కేసులో మాత్రం అధికారులు నామమాత్రంగా విచారించడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

ఓ రంగురాళ్ల వ్యాపారి అధ్వర్యంలో పది రోజుల పాటు తవ్వకాలు సాగించి సుమారు 25 లక్షలు కూలీలకు చెల్లించగా ఆయన మాత్రం కోట్లలో వ్యాపారం సాగించారన్నది బహిరంగ రహస్యం. ఈ తతంగం మొత్తం రంగురాళ్ల వ్యాపారి ఇంటి నుండి సాగినప్పటకి ఆయనతో అధికారులకు ఉన్న సంబంధాలతో నామ మాత్రంగా పిలిచి వదిలిపెట్టడం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.విచారణలో వ్యాపారి ఫోన్ తీసుకున్న అధికారులు ఫోన్లో వాట్సాప్, ఫోన్ పే లేదని వదిలి పెట్టినట్టు విశ్వసనీయ సమాచారం. ఫోన్ పే మరల ఇన్స్టాల్ చేస్తే లావాదేవీలు తెలుస్తాయని లేక ఆధార్‌తో అన్ని బ్యాంక్ ఖాతాల లావాదేవీలు బయట పడతాయన్న విషయం అధికారులకు తెలియదా లేక ఉదాసీనతతో వ్యవర్తిస్తున్నారా



రంగురాళ్లు తవ్వకాల ప్రాంతం (ఫైల్ ఫోటో)

అని అనుమానం కలగక మానదు.. వ్యాపారికి ముఖ్య అనుచరునిగా ఉన్న సాలికమల్లవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పాటు 9మంది కలిసి మూడు రోజులు పాటు తవ్వకాలు చేసారని, వీరు లక్షల్లో ఆర్జించారని స్థానికులు బహిరంగంగా చెపుతున్నారు. అయితే అటవీ అధికారుల విచారణలో జొన్నలోవలో 11దీన అధికారుల పర్యవేక్షణ ఉన్న క్వారీలో తవ్వకాలు సాగించినట్లు కొంతమంది పేర్లు ఇచ్చినట్టు సమాచారం. 11న అధికారుల పరివేక్షణలో ఉన్న క్వారీలో తవ్వకాలు ఎలా సాధ్యం అన్నది అంతు చిక్కని ప్రశ్న.. నిజంగా తవ్వకాలు సాగితే అక్కడే కాపలా ఉన్న అటవీ అధికారులు ఏం చేస్తున్నారు. అన్న కోణంలో కూడా విచారించవలసిన అవసరం ఉంది. కేసును తప్పుదోవ పట్టించే దురుద్దేశంతో తవ్వకం దార్లు చెప్పిన విషయం ఎంతవరకు నిజమో కాదో అధికారులు గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. 10వ తేదీ వరకు నిరాటంకంగా సాగిన తవ్వకాలు 11వ తేదీ ఉదయం నుంచే అటవీ శాఖ అధికారులు కాపలాగా ఉన్నారు. 11వ తేదీ ఉదయాన్నే అటవీ అధికారులు కాపాలాలో ఉన్న క్వారీలో తవ్వకాలు సాగించారంటూ తప్పుడు స్టేట్మెంట్ తో అటవీ అధికారుల దృష్టి నిరపరాదులపై మరలింది. తవ్వకం దార్లు ఇచ్చిన స్టేట్మెంట్ వెంట అటవీ అధికారులు వెంటపడతుంటే, అక్రమముగా రంగురాళ్ల తవ్వకాలు సాగించి లక్షల కాజేసిన వారు మాత్రం దొరల్లా తిరుగుతున్నారు. లక్షల రూపాయలు అక్రమంగా అర్జించి అటవీ అధికారుల సహకారంతో, రంగురాళ్ల వ్యాపారి ఈ కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తుంది. అధికారుల కాపాలాలో ఉన్న క్వారీలో తవ్వకాలు ఎలా సాధ్యం అన్నది ఉన్నతాధికారులు ఆలోచించకపోవడం వారి పని తీరుకు అద్దం పడుతుంది.

అసలు తవ్వకాల్లో లభ్యమైన రంగు రాళ్లు ఎక్కడున్నాయి, ఎక్కడ దాచారు, ఎవరికి అమ్మారు, ఎంతికి అమ్మారు, అన్న కోణంలో ఎందుకు విచారణ చేయలేదు. వ్యాపారులను నామమాత్రంగా పిలిపించి స్వామి భక్తి చాటుకుంటున్నారని తెలుస్తుంది. ఇప్పటికైనా అటవీ అధికారులు పూర్తి స్థాయిలో విచారిస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు తెలిపారు.

# చంద్రబాబు పర్యటనలతో మంత్రుల్లో భయం

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



**ప్రజాశక్తి -నర్సీపట్నం రూరల్:**చంద్రబాబు పర్యటనకు వస్తున్న జన ప్రభంజనం చూసి వైసిపి మంత్రుల్లో భయం పుట్టుకుందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా రాజాం, బొబ్బిలి, విజయనగరంలో చంద్రబాబు పెట్టిన సమావేశాలకు జన ప్రభంజనం ఎవరూ ఊహించని విధంగా రావడంతో ఉత్తరాంధ్ర మంత్రులు భయపడుతున్నారన్నారు. చంద్రబాబును అడ్డుకోవాలని చూస్తే ఆ ప్రభంజనంలో పడి నలిగి పోతారన్నారు. ఇప్పటికైనా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రయత్నం చేయాలని హితవు పలికారు. నిజమైన ఉత్తరాంధ్ర ద్రోహులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న మంత్రులేనని, వి జయసాయిరెడ్డి అండ్ బ్యాచ్ ఈ మూడు జిల్లాల్లో గనులు, ఇసుక దోపిడితో పాటు విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు దోచుకుపోతుంటే చూస్తూ ఊరుకుంటే ఉత్తరాంధ్ర ద్రోషులు అవుతారని అన్నారు. ఉత్తరాంధ్రకు జరుగుతున్న ద్రోహంపై మంత్రులు ఎప్పు డైనా ప్రశ్నించారా అని అన్నారు. ప్రశ్నిస్తే పదవులు పోతాయన్న భయమన్నారు. ప్రజలకు చేసిన మోసం, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో ఈ విషయాన్ని ప్రజలు గమనించి స్వచ్ఛందంగా చంద్రబాబు నాయుడుకు బ్రహ్మరధం పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు.

# మందుబాబుల నిలయం.. భవిత కేంద్రం..

**ప్రజాశక్తి-కోటవురట్ల:**మండల కేంద్రంలోని భవిత కేంద్రం మందుబాబులకు నిలయంగా మారింది.గడిచిన కొంతకాలంగా భవిత కేంద్రం నిరుపయోగంగా ఉండటంతో రాత్రి, పగలని తేడా లేకుండా మందుబాబులు రెచ్చిపోతున్నారు. ఈ భవిత కేంద్రానికి సమీపంలోనే మండల పరిషత్, ఎంఈఓ కార్యాలయం సహా వెలుగు, ఉపాధి, హౌసింగ్, పియర్ ఇంజనీర్, కార్యాలయం, మండల సమావేశం మందిరం ఉన్నాయి. అయినా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



భవిత కేంద్రంలో ఉన్న మద్యం సీసాలు

## తేమ లేకుండా ధాన్యం ఆరబెట్టండి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు**

**ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :**జిల్లాలో 51హెక్టార్లకు పైగా వరి పంటను సాగయ్యిందని, 78 క్లస్టర్లను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు తెలిపారు. నర్సీపట్నం ఆర్బీకేలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 300 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామన్నారు. ధాన్యంను ఆరబెట్టి రైతులు తేవాలని తెలిపారు. నర్సీపట్నం, బలిఘట్టం ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాల్లో ధాన్యాన్ని పరిశీలించామన్నారు. ధాన్యం అమ్మేందుకు సిద్ధంగా ఉన్న రైతులు వారం రోజులకు ముందుగా అధికారులకు తెలియజేయాలని సూచించారు.



# కొత్తపల్లి జలపాతం కిటకిట

**ప్రజాశక్తి-జి.మాడుగుల:** మండలంలో కొత్తపల్లి జలపాతం ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం, క్రిస్మస్ పండగ కావడంతో పలు జిల్లాల నుండి పర్యాటకులు భారీగా తరలి వచ్చారు. ఆదివారం ఒక్క రోజు 2800 మంది కొత్తపల్లి జలపాతాన్ని సందర్శించినట్టు మేనేజర్ నవీన్, సూపర్వైజర్ వి.అభి తెలిపారు. ఇదిలా ఉండగా పర్యాటకులు అధిక స్థాయిలో వస్తుంగా ఇక్కడ సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేక పోవడం వల్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకోవడానికి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని పర్యాటకులు కోరారు.